vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 107 సోమవారం , మే 18, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## పట్టణ ప్రాంతాల్లో

# ఇందిరమ్మ ఇళ్లు



## పేదల నివాస ప్రాంతాలకు సమీపంలోనే...

**హైదరాబాద్ :** పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వనున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఇళ్ల పథకం కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం రెండు నెలలుగా వేచిచూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో ఉండని వారికి రద్దు చేసి అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్లు తెలిపారు. సవరించిన భూముల విలువలు ఈ నెలాఖరు నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టంచేశారు.కేంద్రం నుంచి స్పందన లేదు : గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, కేంద్ర ఆర్థిక శాఖ సాయం భూముల విలువలు పెంపు అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం రెండు నెలలుగా ఎదురుచూస్తున్నామని మంత్రి తెలిపారు. పలుమార్లు కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్కో ఇంటికి సుమారు లక్షా 13 వేల రూపాయల వాటా రావాల్సి ఉందన్నారు. కేంద్రం మీద నమ్మకంతో లబ్ధిదారులకు లక్షా 60 వేల రూపాయల ఫైనల్ బిల్ పెండింగులో పెట్టినట్లు చెప్పారు. అయితే మరో 20 రోజులు ఎదురుచూసి కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల రూపాయలు చెల్లిస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారురాష్ట్రంలో తొలివిడతలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు మిగతా 2లో...

## శాంతి ఒప్పందం కుదరకపోతే

# గడ్డుకాలం తప్పదు

ఇరాన్‌పై వైమానిక దాడుల పునరుద్ధరణపై అమెరికా సమాలోచనలు

శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

చర్చలకు అమెరికా సుముఖంగా ఉన్నా, వారిపై అపనమ్మకం ఉందన్న ఇరాన్

హర్మూజ్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా నౌకాదళం మోహరింపు




**అమెరికా :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇది తుఫాను ముందున్న ప్రశాంతత' అనే వ్యాఖ్యతో కూడిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రాన్ని ఆయన పంచుకున్నారు. ఇరాన్‌పై మళ్లీ వైమానిక దాడులు ప్రారంభించే అంశంపై ట్రంప్ మిగతా 2లో...

## తెలుగు రాష్ట్రాల్లో

# నిప్పుల వర్షమే!


**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**

45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన

వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మిగతా 2లో...




## విజయ్ నాకు సమవుజ్జీ కాదు

రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

కమల్ సీఎం అయితే అసూయపడతా

స్టాలిన్ నాకు మంచి మిత్రుడు

పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని

రాజకీయాలతో సంబంధం లేదు




2లో.

## ఎబోలా వైరస్ కలకలం

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

కాంగోలో 88 మంది మృతి

మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు



## టాపర్లు అబ్బాయిలు

ఇంజినీరింగ్ 73.36 శాతం

అగ్రికల్చర్ ఫార్మసీలో 86.27 శాతం అర్హత

వారం రోజుల్లో కౌన్సెలింగ్ షెడ్యూల్

ఇంజినీరింగ్ మొదటి ర్యాంకర్ అమ్మాయి

అగ్రికల్చర్, ఫార్మసీలో టాపర్ అబ్బాయి

-ఎప్ సెట్-2026 ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవ రావు




2లో.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

కేటీఆర్ విమర్శలు

నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ

బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**హైదరాబాద్:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో...

## నాలుగు కేటగిరీలుగా

# తెలంగాణ ఉద్యమకారులు



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు

కేశవరావు నేతృత్వంలో సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ

ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం

రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ

జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి మిగతా 2లో...



## ఏపీలో జూన్ 12 నుంచి

# కొత్త పింఛన్లు

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు

కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు

వితంతువులకు కొత్తగా పెన్షన్లు

త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

**ఆంధ్రప్రదేశ్ :** రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. మిగతా 2లో...

# ఎబోలా వైరస్ కలకలం

**హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ**

**కాంగోలో 88 మంది మృతి**

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

**కాంగో:** ప్రాణాంతక ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశం కాంగోలో మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోగ్య సంక్షోభాన్ని అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఆదివారం ప్రకటించింది. ఈ రకం వైరస్‌కు టీకా అందుబాటులో లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, అత్యంత వేగంగా వ్యాపించే ఎబోలా వైరస్ కారణంగా కాంగోలో 88 మంది మరణించారు. మరో 336 మందికి ఎబోలా వైరస్ సోకిందని ఆఫ్రికాలోనే అతిపెద్ద ప్రజారోగ్య కేంద్రం సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) శనివారం తెలిపింది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. బండిబుగ్యో ఎబోలా వైరస్ రకం వల్ల సంభవించిన ఈ వ్యాప్తి అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఎబోలా కేసుల సంఖ్య, వ్యాప్తి వాస్తవ పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది. ఈ క్రమంలో అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇది అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం రెండో అత్యున్నత హెచ్చరిక స్థాయి.

**కాంగోలో ఆందోళనకరంగా వైరస్ వ్యాప్తి : డబ్ల్యూహెచ్ఓ**

ఎబోలా సంక్రమించిన వ్యక్తుల వాస్తవ సంఖ్య, భౌగోళిక వ్యాప్తికి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఎబోలా వైరస్ వల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా, కాంగో పొరుగు దేశాలకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**కాంగో హెల్త్ మినిస్టర్ ఏమన్నారంటే?**

తమ దేశంలో ఎబోలా వైరస్ వ్యాప్తిపై కాంగో ఆరోగ్య మంత్రి శామ్యూల్ రోజర్ కంబా స్పందించారు. బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్ లేదన్నారు. ఈ వైరస్ వ్యాప్తికి నిర్దిష్ట చికిత్స లేదని చెప్పారు. ఈ వైరస్ సోకిన మొదటి రోగి ఒక నర్సు అని తెలిపారు. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలోని ఒక ఆరోగ్య కేంద్రానికి ఎబోలా లక్షణాలతో వచ్చారని వెల్లడించారు. ఈ వ్యాధి సోకితే జ్వరం, రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఖ.

ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందడాన్ని అత్యంత ఆందోళనకరంగా వైద్య సహాయక బృందం డాక్టర్స్ విౌట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఎబోలా కేసులు నమోదవ్వడం, మరణాలు అత్యంత ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన ఇటూరి ప్రాంతానికి వైద్య, సహాయక సిబ్బందిని తరలిస్తోంది.

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

మరోవైపు, వైద్య అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం ఎబోలా వైరస్ సోకితే మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వ్యాధి సోకిన వారిలో మరణాల రేటు 50 శాతం వరకు చేరవచ్చని అంచనా వేశారు. 2007లో తొలిసారిగా ఈ స్ట్రెయిన్‌ను గుర్తించారని చెప్పారు. కాంగోకు పొరుగున ఉన్న ఉగాండాలోని ఓ వ్యక్తిని ఈ వైరస్ తొలిసారి బలిగొందని వెల్లడించారు. 1976లో గుర్తించిన జైర్ రకం ఎబోలా వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించారు.

**50 ఏండ్లల్లో 15వేల మంది మృతి**

ఎబోలా వైరస్ వల్ల ఆఫ్రికాలో గత 50 ఏండ్లల్లో సుమారు 15,000 మంది చనిపోయారు. ఈ వైరస్ సోకి గతేడాది ఆగస్టులో మధ్య ఆఫ్రికాలో 34 మంది మరణించారు. 2018- 2020 మధ్య కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెంది దాదాపు 2,300 మంది చనిపోయారు. కాగా, గబ్బిలాల నుంచి మనషులకు ఈ ఎబోలా వ్యాధి వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యానికి కారణమవుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

**రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు**

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా



సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు.

ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదు

మొదటిపేజీ తరువాయి

తన ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది.

ట్రంప్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో ఆయన తన ట్రేడ్‌మార్క్ 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' టోపీతో ఒక అమెరికన్ నేవీ అడ్మిరల్‌తో కలిసి యుద్ధ నౌకపై నిలబడి ఉన్నారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రం, మెరుపులతో కూడిన వాతావరణం, వెనుక వైపున ఇరాన్ యుద్ధ నౌకలు కనిపించడం వంటివి టెహ్రాన్‌కు ప్రత్యక్ష హెచ్చరికలు పంపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోస్ట్ ద్వారా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

ఇదే సమయంలో, ఇరాన్ విషయంలో ట్రంప్ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోందని 'న్యూయార్క్ టైమ్స్' కథనం వెల్లడించింది. దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టేందుకు



అవసరమైన ప్రణాళికలపై ట్రంప్ సహాయకులు చర్చిస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఇటీవలే ఒక ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్ "త్వరలో శాంతి ఒప్పందం జరగకపోతే ఇరాన్‌కు చాలా గడ్డుకాలం తప్పదు. ఒప్పందం చేసుకోవడం వారి ప్రయోజనాలకే మంచిది" అని వ్యాఖ్యానించారు.

మరోవైపు, కొత్తగా చర్చలు జరపడానికి ట్రంప్ సుముఖంగా ఉన్నట్టు తమకు సంకేతాలు అందాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తెలిపారు. అయితే, వాషింగ్టన్ ఉద్దేశాలపై తమకు తీవ్ర 'అపనమ్మకం' ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ కూడా తమ 14-సూత్రాల శాంతి ప్రణాళికకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏవీ ఫలించవని హెచ్చరించారు.

గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కీలకమైన హార్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని దాదాపు 20 శాతం చమురు వాణిజ్యం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ ప్రాంతంలో అమెరికా తన నౌకాదళాన్ని బలంగా మోహరించింది. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయనే ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

# రెండ్రోజుల్లో రెండు సార్లు సీఎన్జీ ధర పెంపు

**వాహనదారులపై ఇంధన భారం -ఇటీవల రూ.2 పెంపు..మళ్లీ ఇప్పుడు రూపాయి పెంపు**

**న్యూఢిల్లీ**

వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్యుడికి సీఎన్‌జీ కంపెనీలు మరో గట్టి షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం దేశీయంగా సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో పెను భారం పడినట్లైంది. తాజాగా కేజీ సీఎన్‌జీపై మరో రూపాయి చొప్పున ధరను పెంచారు. ఈ పెంపుతో అటు సొంత వాహనదారులు, ఇటు ఆటో, క్యాబ్ డ్రైవర్ల బడ్జెట్ తలకిందులైంది. గడిచిన 48 గంటల్లోనే సిఎన్‌జి ధరలు పెరగడం ఇది రెండోసారి. అంతకు ముందు మే 15న చమురు కంపెనీలు సీఎన్‌జీ ధర కిలో రూ.2 మేర పెంచాయి. కేవలం మూడు రోజుల




వ్యవధిలోనే సీఎన్‌జీ వాహనదారులపై మొత్తంగా మూడు రూపాయల అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. ముంబయిలోని 84.09కి చేరింది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా-గజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదు కాగా.. హైదరాబాద్‌లో అత్యధికంగా రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హోర్ముజ్ జలసంధిలో విధించిన ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్ల రవాణా నిలిచిపోయింది. ఈ పరిణామాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు భారీగా పెరగడంతో, దేశీయంగానూ ఇంధన ధరలను పెంచడం అనివార్యమైంది. నిరంతరం పెరుగుతున్న ఈ ధరలు సామాన్య, మధ్యతరగతి వాహనదారుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ,డీజిల్ లీటర్ పై మూడు రూపాయలు కేంద్రం అదనంగా పెంచేసింది.

## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

మొదటిపేజీ తరువాయి

ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.

గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

మొదటిపేజీ తరువాయి

ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## బండి సంజయ్‌నుబర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు.రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

మొదటిపేజీ తరువాయి

సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది.సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

**యూనిట్-3లో ఎగసిపడిన మంటలు**

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# మహిళా సాధికారతే రోటరీక్లబ్ లక్ష్యం

- రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్.
- రోటరీ క్లబ్ సభ్యుడు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు.
- 100 సైకిళ్లు, 60 కుట్టు మిషన్లు పంపిణీ






**ఏటూరునాగారం,మే 17(వార్త పత్రిక) :**మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మహిళా సాధికారతే తమ లక్ష్యమని రోటరీ క్లబ్ హనుమకొండ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వంద మంది పేద విద్యార్థులకు సైకిళ్లు, 60 మంది మహిళలకు కుట్టు మిషిన్లను స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావు లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ కుట్టు మిషన్లను ఇవ్వడం వల్ల మహిళలు వాటితో బ్లౌజ్, డ్రెస్‌లు కుట్టి కుటుంబాన్ని ఆర్థిక అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో వారికి అందజేశామన్నారు. కుటుంబంలో మహిళా పొదుపు చేస్తే ఆ ఇల్లు ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులను, మహిళలను చూసి ఈ ప్రాంతానికి మరింత అభివద్ధి కోసం సహకరించాలని అనిపిస్తోందన్నారు. అందుకోసమని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం నా సొంత ఖర్చులతో 25 కంప్యూటర్లను కొనుగోలు చేసి వారంలో అందజేస్తామన్నారు. ఇదేకాకుండా మునుముందు మరింత సహకారం అందిస్తామన్నారు.

డ్రాపౌట్లు తగ్గించడానికే సైకిళ్లు పంపిణీ. కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు.రోటరీ క్లబ్‌లో సభ్యులమైన కాకులమర్రి ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావు కలిసి రోటరీ సభ్యులతో మాట్లాడి వంద సైకిళ్లను తమవంతు సహకారంతో విద్యార్థులకు అందజేసినట్లు రోటరీ క్లబ్ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు దూర బారం వల్ల బడికి రావడం మానేశారని, ఆ విషయం నా దష్టికి రావడంతో రోటరీ క్లబ్ వాళ్లతో మాట్లాడి ఈ సైకిళ్లను వంద మంది విద్యార్థులకు అందించామన్నారు. చదువు అనేది ముఖ్యం కాబట్టి డ్రాపౌట్లను తగ్గించాలి అంటే వారికి సులభంగా స్కూల్‌కు వెళ్లే మార్గాన్ని చూడాలని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇవే కాకుండా రాబోయే రోజుల్లో మరో వెయ్యి సైకిళ్లను కూడా అందిస్తామన ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం ఒక లక్ష రూపాయలతో కంప్యూటర్లను కొనుగోలు చేయించడంతోపాటు వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్‌ను కూడా అందజేస్తామన్నారు. అంతేకాకుండా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శరత్ కంటి ఆస్పత్రిని కూడా ఇక్కడ ఏర్పాటు చేయిస్తామన్నారు. విద్యార్థుల చదువు నిరంతరం సాగేందుకు ఎలాంటి సహకారం కావాలన్న రోటరీ క్లబ్ ద్వారా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కల్యాణ్, లక్ష్మి, బాల కోటిరెడ్డి, శ్యామ్, ప్రభాకర్, నరేష్, జ్యోతిరెడ్డి, పుర ప్రముఖులు డాక్టర్ వరప్రసాద్, నూతి కష్ణ, కూనూరు అశోక్, తాడూరి రఘు, బోజారావు,
ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు చిన్ని, రాజు, కాళ్ల రామకష్ణ,గోపి, బాలు, నాగరాజు, కిరణ్, మధు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న షేక్ సైదులుకు బీఆర్ఎస్ నేతల పరామర్శ..



**డోర్నకల్ మే 17 (వార్త పత్రిక ) :**ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న షేక్ సైదులను బీఆర్ఎస్ నాయకులు బానోత్ బాబునాయక్ పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన నాయకులు సైదులుకు పండ్లు అందజేసి ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ సందర్భంగా సైదులు గతంలో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ నెంబర్‌గా పనిచేసి ప్రజల్లో చురుకైన నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా ఆయన సేవలను కొనియాడారు. ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్న సైదులు త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోనల్లగట్ల వెంకన్న, వెంకన్న బానోతు నరేష్,బానోత్ వినోద్, బానోత్ రమేష్,బానోత్ నరేష్,నవీన్, షేక్ ఖాసిం,విజయ్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో చైతన్యంతో ముందుకు రావాలి

- యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది.
- ప్రతి యువకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ ఇన్చార్జీ ఇర్సవడ్ల వెంకన్న



**ఏటూరునాగారం,మే 17(వార్త పత్రిక) :**మండల యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,యూత్ మండల అధ్యక్షుడు గంట కృష్ణారెడ్డి (టాగూర్), మండల నాయకులు చిట మాట రఘు, పి ఎస్ సి వైస్ చైర్మన్ చేనూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టిఏ నెంబర్ వసంత శ్రీనివాస్, సర్పంచులు దేవులపల్లి విజయ్, గద్దల నవీన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, టౌన్ అధ్యక్షులు బండారు లక్కీ పిలుపు తో, మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాపుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న, జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, సూచనల మేరకు మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణారెడ్డి ఠాగూర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరైనారు.యువత సమాజ మార్పుకు శక్తిగా నిలవాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లేందుకు యువజనులు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది.


ఈ సమావేశానికి మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను యువతకు వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, విద్యార్థులు మరియు యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.ప్రస్తుతం యువత రాజకీయాల్లో చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి యువకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా "యువత మేలుకో" అనే నినాదంతో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ విస్తరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో అహర్నిశలు కష్టపడాలని, గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం మరియు మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# హైహీల్స్ ధరించే మహిళలు తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇవి.. దీర్ఘకాలంలో ఏమవుతుందంటే..



హైహీల్స్ ను ఫ్యాషన్‌లో భాగంగా చాలా మంది మహిళలు రోజువారీ జీవితంలో ఉపయోగిస్తుంటారు. ఉద్యోగాలు, పార్టీలతోపాటు ప్రత్యేక సందర్భాల్లో ఇవి ఆకర్షణీయంగా కనిపించేందుకు సహాయపడతాయని భావిస్తారు. అయితే ఎక్కువసేపు, తరచుగా హైహీల్స్ ధరించడం వల్ల శరీర భంగిమ, కాళ్ల సమతుల్యత, ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం సహజంగా తల, వెన్నెముక, నడుము, పాదాలు సమతుల్యంగా పనిచేసేలా నిర్మాణమైంది. కానీ హైహీల్స్ ధరించినప్పుడు పాదం వెనుక భాగం ఎత్తుగా ఉండటం వల్ల శరీర బరువు ముందుభాగానికి మళ్లుతుంది. దీంతో శరీరం సమతుల్యత కోసం వెన్నెముక, మోకాళ్లు, నడుము తమ స్థానాలను మార్చుకోవాల్సి వస్తుంది. ఈ మార్పులు ఎక్కువకాలం కొనసాగితే నడుము భాగంపై ఒత్తిడి పెరిగి నొప్పి, గట్టిపడిన భావన రావచ్చని నిపుణులు చెబుతున్నారు. మెడ, భుజాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. హైహీల్స్ తరచుగా ఉపయోగించే వారిలో కాళ్ల అలసట, కాలి కండరాల బిగుతు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.శరీర సమతుల్యతపై ప్రభావం..అంతేకాకుండా హైహీల్స్ వల్ల శరీర సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పాదం నేలను తాకే భాగం తగ్గిపోవడం వల్ల నిలబడటం, నడవడం కష్టమవుతుంది. ముఖ్యంగా మెట్లు, అసమాన ఉపరితలాలపై జారి పడే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆర్థోపెడిక్ పరిశీలనల ప్రకారం హైహీల్స్ ఎక్కువగా వాడేవారిలో కాలి మడమ మెలికలు, పాదం ముందుభాగంపై అధిక ఒత్తిడి, కాలి కండరాల బలహీనత వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడటం వల్ల పాదాల ఆకృతిలో కూడా మార్పులు రావచ్చని పేర్కొంటున్నారు. హైహీల్స్ ధరించినప్పుడు కాలి వెనుక భాగంలోని కండరాలు చిన్న స్థితిలోనే ఎక్కువసేపు ఉండాల్సి వస్తుంది. దీని వల్ల అవి గట్టిపడి, ఫ్లాట్ ఫుట్‌వేర్ ధరించినప్పుడు అసౌకర్యం కలిగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అకిలీస్ టెండన్ గట్టిపడటం వల్ల నడక తీరు కూడా ప్రభావితమవవచ్చని హెచ్చరిస్తున్నారు. పాదాలపై శరీర బరువు ముందుభాగానికి ఎక్కువగా పడటం వల్ల బనియన్స్, హామర్ టోస్ వంటి సమస్యలు క్రమంగా అభివృద్ధి చెందుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి ఒక్కసారిగా కాకుండా సంవత్సరాల పాటు ఒత్తిడి వల్ల ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

తరచూ శ్రేయస్కరం కాదు..అయితే అప్పుడప్పుడు హైహీల్స్ ధరించడం వల్ల పెద్దగా హాని ఉండకపోవచ్చు. కానీ రోజూ గంటల తరబడి ఉపయోగించడం వల్ల సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. హైహీల్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ ఎత్తు ఉన్న హీల్స్ ఎంపిక చేసుకోవడం, రోజంతా ఒకే ఫుట్‌వేర్ వాడకుండా మధ్యలో మారుస్తూ ఉండటం, కాళ్లకు సరైన సపోర్ట్ ఇచ్చే పాదరక్షలు ఉపయోగించడం మంచిది. కాలి కండరాలు, పాదాలకు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం ద్వారా వంపుదనం, బలం పెరుగుతుంది. అలాగే ఎక్కువసేపు నిలబడాల్సిన ఉద్యోగాల్లో సౌకర్యవంతమైన ఫుట్‌వేర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీర భంగిమ, నడక, పాదాల ఆరోగ్యం వంటి అంశాలపై చిన్న చిన్న అలవాట్లు కూడా దీర్ఘకాల ప్రభావం చూపుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఉదయగిరిని దుర్గంధ గిరిగా మార్చిన పంచాయితీ అధికారులు

**స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమానికి తూట్లు...!**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు బేఖాతరు...!**
**విష జ్వరాలు ప్రబలితే కారకులు ఎవరు...?**



**ఉదయగిరి మే17(వార్తాపత్రిక) :**మండల కేంద్రమైన ఉదయగిరిలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో అటు ప్రజలు ఇటు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది అధికారులు పేరుకుపోయిన చెత్త వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బాలాజీ నగర్ మసీద్ సెంటర్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ మొదలగు ప్రాంతాలలో చెత్త నిల్వ ఉండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఉదయగిరి పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహి స్తున్న అధికారులు ఉదయగిరి లోని ప్రాంతాల మీద అవగాహన లేక పారిశుద్ధ్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చెత్త నుండి వచ్చే దుర్గంధం వలన దోమల బారిన పడి మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రజలకు సోకే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. అధికారులుగా విధులు నిర్వహిస్తూ ఇక్కడే ఉండవలసిన పంచాయతీ సెక్రెటరీ గత మూడు నెలల నుండి ఉదయగిరిలో బాడుగకు రూము దొరకడం లేదని చెప్పడం హా స్యాస్పదమని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. వారంలో మూడు రోజులు ఉద్యోగానికి వస్తు న్నట్లు మిగతా రోజుల్లో అధికారులు ఎవరూ కనిపించడం లేదని ఉదయగిరిలో ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారుల తీరు ఇలాగే ఉందని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ స్వయంగా చీపురు పట్టి వీధులు ఊడుస్తూ అధికారులలో ప్రజలలో సిబ్బందికి చైతన్యం నింపే విధంగా ఆయన ప్రయత్నాలు సాగిస్తుంటే ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రజల ప్రాణాల మీదకు తెస్తుందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమానికి స్పష్టమైన ఆదేశాలు జిల్లా కలెక్టర్లకు ఇచ్చారని వాటిని అమలు పరిచే తీరులో ఏ అధికారి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు చేపట్టే విధంగా హెచ్చరికలు జారీచేసిన ఉదయగిరి పంచాయతీ అధికారులు మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజల ఆరోపణలు. ఇప్పటికే మురుగు కాలువలు ఎక్కడికక్కడ డ్రైనేజీ వ్యవస్థ నాశనం అయిపోయిందని పారిశుద్ధ్య పనులు చేయించడంలో పంచాయతీ ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొన్ని రోజుల్లో రానున్న వర్షాలు వలన డ్రైనేజీలు పొంగి ఉదయగిరి మురికిమయం అవడం ఖాయమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్య ధోరణి వీడి ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు చూపిన బాటలో విధులను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని పన్నులు వసూలు చేసే విధానంలో ఉన్న శ్రద్ధ పారిశుద్ధం మీద కూడా చూపాలని స్థానిక ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నట్లు తెలిపారు.

# 'సైలెంట్ కిల్లర్'ను గుర్తిస్తున్నారా?



పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా... ఈ రోజుల్లో అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) బారినపడుతున్నవారి సంఖ్య బాగా పెరుగుతోంది. ముఖ్యంగా 30–40 ఏళ్ల మధ్య వయస్కుల్లో ఈ సమస్య ఆందోళనకరంగా మారుతోంది. ఆధునిక జీవనశైలి కూడా ఇందుకు ఒక కారణం.నేడు 'వరల్డ్ హైపర్ టెన్షన్ డే' సందర్భంగా ఓ అవగాహన కోసం...

అధిక రక్తపోటు సమస్య ఉన్నవారిలో సగం మందికి అసలు తమకీ సమస్య ఉందనే తెలియదు. 12.5 శాతం నుంచి 15 శాతం మంది మాత్రమే సరైన చికిత్స తీసుకుంటున్నారు.మనదేశంలో సుమారు 22 కోట్ల మంది 'హైపర్‌టెన్షన్'తో బాధపడుతున్నారు. పట్టణాల్లో 33.8 శాతం, గ్రామాల్లో 27.6 శాతం. పెద్దవారిలో ప్రతీ నలుగురిలో ఒకరికి (25 శాతం నుంచి 28.5 శాతం) ఈ సమస్య ఉన్నట్లు అంచనా. మహిళల (21.2 శాతం) కన్నా పురుషుల్లో (24.1 శాతం) ఈ సమస్య కొంచెం ఎక్కువ.హైపర్ టెన్షన్ వల్ల తీవ్రమైన గుండెపోటు, కిడ్నీ సమస్యలూ వస్తాయి. మెదడులోని రక్తనాళాలు చిట్లిపోయి బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావొచ్చు. కళ్లలోని రక్తనాళాలు దెబ్బతిని కంటిచూపు దెబ్బతినే ప్రమాదం ఉంది. అయితే చాలామందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. అందుకే దీనిని 'సైలెంట్ కిల్లర్'గా చెపుతుంటారు.హై బ్లడ్ ప్రెషర్, హైపర్ టెన్షన్.. రెండూ ఒకటే. వాడుక భాషలో 'హై బీపీ' అంటుంటారు. వైద్య పరిభాషలో 'హైపర్ టెన్షన్' అంటారు. రక్తనాళాల గోడలపై రక్తం చూపే ఒత్తిడి పెరగటం హై బీపీ. రక్తపోటు ఎక్కువగా ఉన్నపుడు డాక్టర్లు హైపర్ టెన్షన్ అంటారు.చాలామంది హైపర్ టెన్షన్ అంటే మానసిక ఒత్తిడి అని పొరబడుతుంటారు. మానసిక ఒత్తిడి వల్ల రక్తపోటు పెరగవచ్చు. కానీ హైపర్ టెన్షన్ అనేది శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థకు సంబంధించిన శారీరక సమస్య.సాధారణంగా రక్తపోటు 120/80 ఎఎంహెచ్‌జీ ఉంటే ఆరోగ్యకరంగా ఉన్నట్టు లెక్క. 140/90 కన్నా నిరంతరం ఎక్కువగా ఉంటే దాన్ని అధిక రక్తపోటుగా గుర్తిస్తారు.రక్తపోటు తీవ్రస్థాయికి పెరిగి నపుడు కనిపించే లక్షణాలు... తలనొప్పి, విపరీతమైన అలసట, కళ్లు తిరగడం, చూపు మందగించడం, నిద్రలేమి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, మెడనొప్పి, ఛాతీలో నొప్పి, గుండె దడ, తికమకపడటం, మతిమరుపు.

హైపర్ టెన్షన్‌కు ముఖ్య కారణాలు– ఉప్పు అధిక వాడకం, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, మానసిక ఒత్తిడి, ఆందోళన, మితిమీరిన మద్యసేవనం, ధూమపానం, స్లీప్ అప్నియా లాంటివి.ఈ సమస్య నియంత్రణకు మందులతో పాటు జీవనశైలి మార్పులు అవసరం. రోజుకు టీ స్పూన్ కన్నా తక్కువ ఉప్పు తీసుకోవాలి. కొవ్వు పదార్థాలు తగ్గించాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాల వాడకం పెంచాలి.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు





**వార్త పత్రిక షాద్ నగర్ మే 17:**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా మే 11 నుంచి మే 17, 2026 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్నగర్ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి, అలాగే వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థుల్ని కళాశాల సన్మానించింది.ఉత్తమ ప్రతిభా విద్యార్థులుగా గుర్తించబడినవారి పేర్లో వీ.నా౩ రసాయనశాస్త్రం అభ్యసిస్తున్న దశరథ్, హరివెన్నెల, మహాలక్ష్మి, శ్రీ వాణి, ఎమ్ బి ఏ అభ్యసిస్తున్న గాయత్రి, దశరథ్, ఎండీ . అలీ అన్సారీ,ఎమ్ ఏ తెలుగు చదువుతున్న మురారి ఉన్నారు.

అలాగే జాతీయ స్థాయి చెస్ క్రీడాకారుడు పూర్వ విద్యార్థి వానరసి జగన్ ను కూడా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపకులు సన్మానించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల విద్యార్థులకు అభ్యర్థనగా, డిగ్రీ కాలంలోనే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించి దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయమని సూచించారు. తపనతో కొనసాగితే విద్యార్థులు తమ ఇష్టమైన రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు పోస్ట్ గ్రాడ్యు యేషన్ చేస్తున్న యూనివర్సిటీలలోని మంచి గ్రంథాలయ వన రులను వినియోగించి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలోనే వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవ్వాలని, అది తదుపరి ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో శాంతి, రవి ప్రసాద్, దేవయ్య, సత్యనారాయణ, జయ కాగడా, అనురాధ, నదిరా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి కొత్త స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందా.. ఓహో అసలు సంగతి అదన్నమాట!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమ రావతిని నేషనల్ హైవే 16కు కనెక్ట్ చేసేందుకు బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఈ బ్రిడ్జిని ఈ ఫిబ్రవరికి పూర్తిచేయాలనుకున్నా సాధ్యపడలేదు.. అయితే త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు. ఇంతలో స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వార్తలొచ్చాయి. ఈ బ్రిడ్జికి సంబంధించి రెండో వంతెన మధ్యలో గడ్డర్లు ఉండాల్సిన దానికంటే ఎక్కువగా ఒంగిపోయాయని ప్రచారం జరుగుతోంది. గడ్డర్లు వంకర ఉన్నచోట్ల తొలగించి మళ్లీ బిగించి శ్లాబు వేస్తామని చెబుతున్నారుస్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ జరుగుతున్న ప్రచారంపై ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) స్పందించింది. బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని క్లారిటీ ఇచ్చారు. ఈ స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో ప్రత్యేక సాంకేతిక విధానాలతో పొడవైన గడ్డర్లను తయారుచేసి జాయింట్ చేస్తారని ఏడీసీఎల్ తెలిపింది. గడ్డర్లకు సంబంధించి ఇంజినీరంగ్ ప్రమాణాలకు తగిన



విధంగా చిన్న సవరణలు మాత్రమే చేపట్టినట్లు క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో గడ్డర్లు మిల్లీమీటర్ల స్థాయిలో బేరింగ్‌లపై అమర్చాల్సి ఉంటుందన్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో, భద్రత అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు.ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ కూడా ఈ అంశంపై స్పందించింది. 'బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జికి సంబంధించిన గడ్డర్లు ఒరిగిపోయాయంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ తీవ్రంగా ఖండించింది. స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో పొడవైన గడ్డర్లు జాయింట్ చేస్తారు. ఈ క్రమంలో బేరింగ్‌లపై గడ్డర్లు అనుసంధానిస్తారు. ఒక్కోసారి గడ్డర్ల జాయింట్లను విడదీసి సరిచేస్తారు. అంతే కానీ గడ్డర్లు ఒరిగిపోతున్నాయనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. స్టీల్ బ్రిడ్జి సురక్షితం, బలంగా ఉంది. తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని వివరణ ఇచ్చారు.మరోవైపు మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో పర్యావరణ శాఖ కళ్ళుకప్పి కొండలను అక్రమంగా తవ్వే స్తూ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నా రంటూ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. 'ఫోటోల్లో కనిపిస్తున్న పనులు అక్రమ తవ్వకాలు కావు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని, మంగళగిరి జాతీయ రహదారిని అనుసంధానించే అత్యంత ప్రతిష్టాత్మకమైన జు13 రోడ్డు నిర్మాణ పనులు. మంగళగిరి ఎయిమ్స్ మీదుగా అమరావతి కోర్ క్యాపిటల్‌కు వెళ్లే ఈ బృహత్తర రహదారి మార్గంలో కొండ భాగం అడ్డుగా ఉంది. ప్రయాణాన్ని సులభతరం చేయడానికి, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి ప్రభుత్వం అధికారికంగా 'హిల్ కట్టింగ్' పనులను చేపట్టింది' అన్నారు.'అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ూణజూ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రభుత్వ మౌలిక వసతుల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల పర్యావరణ మరియు అధికారిక అనుమతులు ఉన్నాయి. నిబంధనల ప్రకారమే ఇక్కడ రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజధాని అమరావతి కనెక్టివిటీ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జు13 రహదారి అభివృద్ధి పనులను, సోషల్ మీడియాలో కొందరు అక్రమ కొండల తవ్వకం, ప్రకృతి విధ్వంసం అంటూ తప్పుడు రంగు పులిమి తప్పుదారి పట్టిస్తున్నారు. కాబట్టి ఈ ప్రచారాన్ని నమ్మవద్దు' అంటూ క్లారిటీ ఇచ్చారు.

# అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్న వైసీపీ నేతలు: దేవినేని ఉమా



**అమరావతి, మే17:** తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్లు వదిలేసి ట్విట్టర్ బాట పట్టారంటూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించి అబద్ధాలు, అస త్యాలు వండివారుస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, ట్విట్టర్‌లో పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టి మీడియా ముం దుకు వచ్చి మాట్లాడాలంటూ వారికి ఆయన చురకలు అంటించారు.ఆదివారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయులో పెట్టిందని వైసీపీపై నిప్పులు చెరిగారు. 23 నెలల్లో రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం పరిగెడుతోందని పేర్కొన్నారు.ఏపీకి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తుంటే .. వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో వైసీపీ లేదని వ్యంగ్యంగా అన్నారు. పోలవరం, ప్రజా రాజధాని అమరావతి పనులపై విషం చిమ్ముతున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. భోగాపురానికి ఎర్రబస్సు రాదన్నారు.. నేడు ఎయిర్ బస్సులు దిగబోతున్నాయని పేర్కొన్నారు. 8.8 కోట్ల మంది పేదల ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చాయని దేవినేని ఉమా గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్ల రోడ్లు వేస్తుంటే.. ఐదేళ్లు రహదార్లపై గుంతలు పూడ్చలేని మీరు రోడ్ల గురించి మాట్లాడతారా? అంటూ వైసీపీ నేతలను మాజీ మంత్రి దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

# ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే లక్ష్యం:

**అమరావతి, మే 17:** రాబోయే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వినియోగదారులకు భారీ ఊరటనిస్తూ యూనిట్‌కు రూపాయి చొప్పున ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. 'దేశంలో ట్రూఅప్ పేరిట ఛార్జీలు పెరుగుతుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ట్రూడౌన్ విధానం ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన తప్పుడు విధానాల వల్ల విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో



సంస్కరణలు, ప్రక్షాళన చర్యల వల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయి. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పునరుద్పాదక విద్యుత్ రంగాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు.. కేంద్ర ప్రభుత్వంతో జరిపిన ప్రత్యేక సంప్రదింపుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో 20 లక్షల ప్రధానమంత్రి సూర్యఘర్ కనెక్షన్లు మంజూరయ్యాయి. అడుగులువేస్తోంది'మంత్రి పేర్కొన్నారు.

# ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

**అమరావతి:** ప్రపంచ టెలీకమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ స్థితిస్థాపకత దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తోందని ట్వీట్ చేశారు.ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలి టీస్' ప్రారంభోత్సవం తర్వాత, అమరావతి క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ స్థాయి క్వాంటం పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా మరో ముఖ్యమైన అడుగు వేస్తోందని వెల్లడించారు. భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన జ-ణూు, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ, కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటిదని సీఎం చంద్రబాబు తెలిపారు.అలాగే క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్?ను ఏర్పాటు



చేయనుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్ ఒ ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధనలు, పరీక్షలకు ఎంతగానో తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు.అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుంది : ఈ చొరవ 'మేక్ ఇన్ ఇండియా' సాంకేతికతలకు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాలకు మనమిచ్చే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఫ్రాంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యా క్చరింగ్, డీప్-టెక్ ఆవిష్కరణలకు ఒక ప్రముఖ హబ్‌గా నిలుపుతుందని తెలిపారు.అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తును శాసించే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాల నిర్మాణంలో ఆంధ్రప్రదే శ్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ కీలకమైన చొరవతో ముడిపడి ఉన్న అన్ని సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య ఉద్దేశ్యం : పూర్వం దూర ప్రాంతాల్లో నివసించే వారికి సమాచారాన్ని చేరవేయడం ఎంతో ప్రయాసతో కూడుకుని ఉండేది. అయితే కొన్ని దశాబ్దాలుగా సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. మొబైల్, ఇంటర్నెట్ వాడకం బాగా పెరిగింది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా సమాచారాన్ని పంపడం, స్వీకరించడం, పంచుకోవడం సర్వసాధారణమైంది. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అయ్యాయి.దేశాలు ప్రగతి పథంలో పయనించడంలోనూ సమాచార వ్యవస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి. ఇంటర్నెట్, ఇతర సమాచార సాధనాల ఉపయోగాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఏటా మే 17న ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీన్నే 'వరల్డ్ టెలీకమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే' అని కూడా అంటారు. టెలీకమ్యూనికేషన్, సమాచార వ్యవస్థలు ఆర్థిక, సామాజిక వ్యవస్థలకు అందించే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్ రూపాయి చెల్లించకుండానే 41 మెడికల్ టెస్ట్‌లు

పల్లెల్లో రోగులకు 104 సంచార వైద్యసేవలను మరింత సమర్థంగా అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే పల్లె ముం గిటకు వైద్య పరీక్షలు చేరువ చేసి, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే 104 సంచార వైద్య వాహనాలకు కొత్త రూపు ఇచ్చి 41 రకాల మెడికల్ టెస్ట్?లు చేసేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఏటా 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు చేయడం లక్ష్యం గా పెట్టుకుంది. ఇందుకోసం రూ.162.72 కోట్లు వెచ్చించనుంది. అంతేకాకుండా పేషెంట్ల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు నిర్వహించనుంది. ఇటీవలే వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు పరిపాలన ఆమోదం, నిర్వహణ మార్గదర్శకాలు జారీకి కేబినెట్ అనుమతిచ్చింది. దీంతో




ప్రాజెక్టు అమలుకు మార్గం సుగమమైంది. ఈ ల్యాబ్ డయాగ్నస్టిక్ సేవలను పల్నాడు, కృష్ణా జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఇవి సత్ఫలితాలు ఇవ్వడంతో చిత్తూరు జిల్లా కుప్పంలో అమల్లోకి తెచ్చారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి తెస్తారు.: ఆంధ్రప్రదేశ్?లో 104 మొబైల్ మెడికల్ యూనిట్లు (ఎంఎంయూ) 936 ఉన్నాయి. వీటిలో 904 వాహనాలు క్షేత్రస్థాయిలో వినియోగించనున్నారు. మిగిలిన 32ను అత్యవసర పరిస్థితుల్లో తిప్పేందుకు సిద్ధంగా ఉంచారు. వీటిని కొత్త హంగులతో అందు బాటులోకి తెస్తారు. ఇప్పటికే ఆరోగ్య రథం పేరుతో కొన్ని వాహనాలు నమూనాగా సిద్ధం చేశారు.ఇప్పటివరకు ఒక్కో 104 వాహనం నెలలో ఒక్కో ఊరిని రెండుసార్లు సందర్శిస్తోంది. ఈ లెక్కన నెలకు 12 గ్రామాల్లో సేవలు అందిస్తోంది. దీంతో ఒక గ్రామంలో నెలలో 60 నుంచి 80 మందికి మాత్రమే పరీక్షలు చేయడానికి వీలవుతోంది. దీంతో అందరికీ వైద్యసేవలు సాధ్యపడడం లేదు. ఫలితంగా మిగిలినవారంతా ఆసుపత్రుల ను ఆశ్రయించక తప్పడంలేదు. ఈ పరిస్థితులన్నింటిని చక్కదిద్ది అందరికీ వైద్యసేవలు అందించేలా సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది.80 రకాల మందులు - 41 రకాల పరీక్షలు : ఒక్కో 104 వాహనంలో 41 రకాల టెస్ట్‌లు చేస్తారు. 80 రకాల మందులు అందుబాటులో ఉంచుతారు. సంపూర్ణ రక్త పరీక్ష (సీబీపీ)కి సంబంధించిన 22 పరీక్షలు, బయో కెమిస్ట్రీకి సంబంధించిన 19 పరీక్షలు అందుబాటులోకి తెస్తారు.సెల్‌ఫోన్‌లో ఆరోగ్య పరీక్షల ఫలితాలు : కొత్త విధానంలో ఒక మొబైల్ మెడికల్ యూనిట్ (ఎంఎంయూ) రోజుకు 20 నమూనాలు సేకరించాలి. వైద్య బృందంతోపాటు, ల్యాబ్ టెక్నీషియన్లను పంపి ఇళ్ల దగ్గరే వైద్య పరీక్షలు చేస్తారు. అక్కడే నమూనాలు సేకరించి పరీక్షించి సాయంత్రానికి ఫలితాలను మొబైల్ ద్వారా రోగులకు అందిస్తారు. అంతేకాక ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు తెరుస్తారు. వారి ఆరోగ్య స్థితిని ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు నిర్వహణ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు.

# పాలకొల్లులో తాగునీటి ఎద్దడి.. అధికారులపై మంత్రి సీరియస్

**భీమవరం, మే 17:** పాలకొల్లు పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నేపథ్యంలో ఉన్నతాధికారులపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై ఆయన మండిపడ్డారు. ఆదివారం ఉదయం మున్సిపల్ వాటర్ వర్క్సుకు వెళ్లి తాగునీటి చెరువుల్లో నీటి పరిమాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. చెరువుల్లో ప్రస్తుత నీటి పరిమాణం.. ఇంకా ఎన్ని రోజుల వరకు సరఫరా చేయవచ్చో మంత్రి నిమ్మల రామానాయుడు అంచనా వేశారు.రానున్న రోజుల్లో ప్రజలకు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. మరో వైపు యుద్ధ



ప్రాతిపదికన బోరు బావి తవ్వకాలు చేయాలని అధికారులకు మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంచినీటి చెరువు వద్దే ఉంటూ ప్రజలకు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ వర్క్స ఉద్యోగులకు ఆయన అప్పటికప్పుడు కీలక ఆదేశాలు ఇస్తున్నారు.

# హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తాం



**విశాఖపట్నం (గాజువాక), మే 17 :** మహానాడు రద్దుపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలతో ఇంధన వనరులు ఆదా చేసుకునే నేపథ్యంలో భాగంగా నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. (ఆదివారం) విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఆలోచనతో, సీఎం చంద్రబాబు ఏకీభవిస్తూ మహానాడును రద్దు చేశారని వెల్లడించారు. కోవిడ్ లాంటి సమయంలో వర్చువల్ మహానాడును ఏర్పాటు చేశామని ప్రస్తావించారు.ఇప్పుడు మహానాడు కార్యక్రమానికి రూ.5 నుంచి రూ.10 కోట్లు ఖర్చుతో కూడుకున్న విషయమని, అలాగే దాదాపుగా పదివేల వాహనాలు మహానాడుకు చేరుకుంటాయని చెప్పుకొచ్చారు. ఇంధన వనరులు ఆదా చేసుకోవడం కోసం ప్రతి నియోజకవర్గంలో హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహిస్తామని వివరించారు. 1848 భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రాంగణంలో పార్టీకి చెందిన 68 మంది సీనియర్ నేతలతో కూడిన బృందం మహానాడు సందర్భంగా దిశానిర్దేశం చేస్తారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పట్టువదలని విక్రమార్కుడిలా కృషితమిళనాడును కాదని ఏపీకి యుద్ధ విమానాల ప్రాజెక్టు

**శ్రీసత్యసాయి జిల్లా :** అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు తమిళనాడును కాదని ఏపీకి ఎలా వచ్చింది? రాష్ట్ర ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం ఈ ప్రాజెక్టు రావడానికి ఎలా దోహదపడింది? అన్నింటికంటే మించి సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు కోసం తీసుకున్న శ్రద్ధ ఎలాంటిదో తెలుసుకోవాలని ఉందా? అయితే ఈకథనం చూడాల్సిందే. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి వద్ద శుక్రవారం శంకుస్థాపన చేసిన ఏఎంసీఏ ప్రాజెక్టును పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తమిళనాడులోని హోసూరు వద్ద ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం 3 ఏళ్లుగా కేంద్రాన్ని కోరుతోంది. సకల సౌకర్యాలున్న హోసూరులో పెడితే అన్నీ వసతులు కల్పిస్తామంది విలువైన భూములున్న ఆ ప్రాంతంలో 100 ఎకరాలు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకొచ్చింది. దీంతో ప్రాజెక్టు హోసూరులోనే ఏర్పాటు అవుతుందని అంతా భావించారు. కట్ చేస్తే తన ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని ఒప్పించిన చంద్రబాబు నెల రోజుల్లోనే




ప్రక్రియలన్నీ పూర్తి చేయించి శంకుస్థాపన చేయించారు. ఎంతో పట్టుదలతో సాగిన కృషికి, రాష్ట్ర ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ ప్రాజెక్టు చక్కటి నిదర్శనం.సీఎం చంద్రబాబు మాత్రం ఆ ప్రాజెక్టును ఏపీకి రప్పించాలని లక్ష్యంగా పెట్టుకొని పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేశారు. ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లను కలిసి రాయలసీమలో ఏర్పాటు చేయాలని కోరారు. గట్టిగా ప్రయత్నం చేస్తూనే విషయం బయటకు పొక్కకుండా ప్రభుత్వం గోప్యత పాటించింది. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ, సీఎం వ్యక్తిగత శ్రద్ధ, వనరులు, వ్యూహాత్మక, భౌగోళిక ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని రక్షణశాఖ పుట్టపర్తికే ఓటేసింది.ప్రక్రియలన్నీ ఒక్క నెలలోనే పూర్తి: హోసూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరపాలక సంస్థ. ఆటోమొబైల్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో అనేక దిగ్గజ కంపెనీలు, పరిశ్రమలు అక్కడ ఉన్నాయి. పేరుకు తమిళనాడులోని ప్రాంతమైనా బెంగళూరులో ఉన్నట్లే ఉంటుంది. హోసూర్ దగ్గర్లో ఐటీ సెజ్ ఏర్పాటు ప్రతిపాదనా ఉంది. జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ ఉంది. బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయం 75 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా హోసూరులో మరొకటి నిర్మించాలని తమిళనాడు ప్రభుత్వం చూస్తోంది. తేలికపాటి యుద్ధ విమానాల డిజైన్, అభివృద్ధికి నోడల్ ఏజెన్సీగా ఉన్న ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ హోసూరు నుంచి 40 కి.మీ.ల దూరంలో ఉంది. ఏఎంసీఏ ప్రాజెక్టుని డీఆర్‌డీఓ, ఏడీఏ పర్యవేక్షిస్తున్నాయి. ఇన్ని అనుకూలతలున్నప్పటికీ రక్షణశాఖ ఆ ప్రాజెక్టు ఏర్పాటుకు పుట్టపర్తినే ఎంచుకుంది.కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపాక మిగతా ప్రక్రియలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క నెలలోనే పూర్తి చేసింది. ఏప్రిల్ 9న రక్షణశాఖతో చర్చలు, 20న రక్షణశాఖ ప్రతిపాదనలు అడగడం, 24న వాటిని పంపడం, 28న కేంద్రం అంగీకారం, 29న స్థల పరిశీలన, 30న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం అన్నీ చకచకా జరిగిపోయాయి. మే 15న శంకుస్థాపన జరిగిపోయింది. ఏఎంసీఏ ప్రాజెక్టు తమిళనాడును కాదని ఏపీకి రావడంపై ఆ రాష్ట్రంలో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం- ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు



**తిరువనంతపురం :**నుంచి హజ్రత్ నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మధ్యప్రదేశ్‌లోని లూనిరిచ్చా, విక్రమ్‌గఢ్ ఆలోట్ రైల్వే స్టేషన్ల మధ్య వెళ్తుండగా ఆదివారం తెల్లవారుజామున ఆ ప్రమాదం జరిగింది. రైలు బీ-1 ఏసీ కోచ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే రైల్వే సిబ్బంది అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణన ఓష్టం జరగకపోవడం అందరికీ ఊరట నిచ్చింది.అసలేం జరిగిందంటే?రైల్వే అధికాంఌల వివరాల ప్రకారం, ట్రైన్ నెంబర్ 12431 తిరువనంతపురం-హజ్రత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లాలో ప్రయాణిస్తోంది. కోటా రైల్వే డివిజన్ పరిధిలోని లూనీరిచా, విక్రమ్‌గఢ్ ఆలాట్ స్టేషన్ల మధ్య ఉదయం సుమారు 5.15 నుంచి 5.30 గంటల సమయంలో బీ-1 కోచ్ వద్ద పొగలు, మంటలు కనిపించాయి. మొదట గార్డ్ దీనిని గుర్తించి వెంటనే లోకో పైలట్‌కు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన లోకో పైలట్ అత్యవసర బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు.15 నిమిషాల్లో అంతా కిందకి!రైలు ఆగిన వెంటనే ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. మంటలు మరింత వ్యాపిస్తాయన్న భయంతో ప్రయాణికులు తమ సామన్లు తీసుకుని బయటకు పరుగులు తీశారు. అయితే రైల్వే సిబ్బంది, ఆర్పీఎఫ్ సిబ్బంది, ఇతర అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. బీ-1 కోచ్‌లో ఉన్న మొత్తం 68 మంది ప్రయాణికులను సుమారు 15 నిమిషాల్లో సురక్షితంగా బయటకు దించారు.అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే కోటా రైల్వే డివిజన్ అధికారులు, ప్రమాద సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. కోటా నుంచి ప్రమాద సహాయక రైలు (ఌా=వీజు)ను కూడా వెంటనే పంపించారు. కోటా డివిజన్‌కు చెందిన డీఆర్ఎం అనిల్ కలర్, సీనియర్ డీసీఎం సౌరభ్ జైన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు భారీ పోలీసు బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.మంటలను అదుపులోకి తీసుకొచ్చిన సిబ్బంది మంటలు బీ-1 కోచ్‌తో పాటు ఎస్ఎల్ఆర్ బోగీ వరకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం మరిన్ని బోగీలకు వ్యాపించకుం డా ఉండేందుకు వెంటనే ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ సప్లై నిలిపివేశారు. అనంతరం మంటలు చెలరేగిన బోగీని రైలు నుంచి వేరు చేశారు. అగ్నిమాపక సిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచాసిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను ్చరు. ఈ ఘటన కారణంగా దిల్లీ-ముంబయి ప్రధాన రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలు దాదాపు రెండు గంటలపాటు నిలిచిపోయాయి. భద్రతా తనిఖీలు, సహాయక చర్యల కారణంగా పలు రైళ్లు మధ్యలో నిలిపివేయాల్సి వచ్చింది.షార్ట్ సర్క్యూట్ వల్లనే జరిగిందా?ట్రైన్ నెంబర్ 12955ను మహిద్‌పూర్ రోడ్ స్టేషన్ వద్ద నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ట్రాక్‌ను పరిశీలించి రాకపోకలను క్రమంగా పునరుద్ధరించారు. అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా తెలియరాలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఎల్ఆర్ కోచ్‌లో ఉన్న ప్రయాణికుల సామాన్ల నష్టం వివరాలను కూడా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడం, ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తరలించడం పట్ల అధికారులు ఊరట వ్యక్తం చేశారు. గార్డ్ సమయానికి అప్రమత్తం చేయడం, లోకో పైలట్ వెంటనే స్పందించడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# వయనాడ్‌ను మరిచిపోండంటూ రాహుల్, ప్రియాంకపై పోస్టర్లు




**తిరువనంతపురం:** కాంగ్రెస్ సీనియర్ నేతలను లక్ష్యంగా చేసుకుని కేరళంలోని వయనాడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో వెలిసిన పోస్టర్లు సంచలనమయ్యాయి. ప్రియాంక గాంధీ వాద్రా నియోజకవర్గమైన వయనాడ్‌లో ఈనెల 13న ఈ పోస్టర్లు వెలిసాయి. ఆ సమయంలో కేరళం తదుపరి సీఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగుతోంది. సీఎం అభ్యర్థిగా కేసీ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా ప్రియాంక, రాహుల్ గాంధీకి హెచ్చరికలు ఈ పోస్టర్లలో చోటుచేసుకున్నాయి.'మిస్టర్ రాహుల్. కేసీ వేణుగోపాల్ మీకు బ్యాగ్ బ్యారర్ కావచ్చు. కానీ కేరళం ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు' అని ఒక పోస్టర్‌లో రాసి ఉంది. అలాంటి నిర్ణయమే తీసుకుంటే (కేసీనే ఎన్నుకుంటే) వయనాడ్ మీకు మరో అమేథీ అవుతుంది.. అని 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీలో ఓడిపోవడాన్ని పరోక్షంగా మరో పోస్టర్‌లో ప్రస్తావించారు. 'వయనాడ్‌ను రాహుల్, ప్రియాంక మరిచిపోవచ్చు, ఇక్కడి నుంచి మీరు మరోసారి గెలిచే ప్రసక్తే లేదు' అని ఇంకో పోస్టర్‌లో రాసి ఉంది.కేసు నమోదుసీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఒక వ్యక్తి గోడలకు పోస్టర్ అంటించినట్టు గుర్తించామనీ, అతన్ని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వయనాడ్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.సిద్ధిఖ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు.కేరళం తదుపరి సీఎం ఎవరనే సస్పెన్స్ మే 4వ నుంచి కొనసాగుతూ వచ్చింది. కేరళంలోని 140 సీట్లలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ 102 సీట్లు గెలుచుకుంది. సీఎం అభ్యర్థి విషయంలో కేసీ వేణుగోపాల్, గత అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, పార్టీ సీనియర్ నేత రమేష్ చెన్నితాల మధ్య పోటీ నెలకొంది. అయితే చివరకు సతీశన్‌ను సీఎం అభ్యర్థిగా మే 14న కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో సస్పెన్స్‌కు తెరపడింది.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ (ఐవీ) కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు. ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది.లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జిస్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝులిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు.లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన కమల్ హాసన్ తమిళనాడు



**చెన్నై:**తమిళనాడు రాష్ట్రానికి సొంత ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించాలని విజయ్ ప్రభుత్వాన్ని కోరారు ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్. తమిళ ప్రేక్షకులకు తక్కువ ధరల్లో తమిళ సినిమాలు, డాక్యుమెం టరీలు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేయాలని కోరారు. శనివారం తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను కలిసిన కమల్ హాసన్, మొత్తం ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.తమిళ సినిమా పరిశ్రమ విజయ్ నాయకత్వంపై గొప్ప ఆశలు పెట్టుకుందని కమల్ హాసన్ లేఖలో పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సినిమా కేవలం వినోదం మాత్రమే కాకుండా తమిళనాడులో సాంస్కృతిక గుర్తింపు కూడా అని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం నుంచి మరింత బలమైన మద్దతు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళ సినీ అభివృద్ధి కోసం అనేక విషయాలు పంచుకున్నారని చెప్పారు. తాను వ్యక్తిగతంగా విజయ్‌ను అభినందించినట్టు కమల్ హాసన్ తెలిపారు. సమావేశ సమయంలో ఆయన చూపిన ఆప్యాయత, వినయం తనను ప్రభావితం చేసిందని కూడా పేర్కొన్నారు.లేఖలో పేర్కొన్న అంశాలుతమిళ ప్రేక్షకులకు తక్కువ ధరల్లో లేదా సబ్సిడీ రేట్లతో తమిళ సినిమాలు, స్వతంత్ర చిత్రాలు, డాక్యుమెంటరీలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఓటీటీ వేదిక ఏర్పాటు చేయాలని కమల్ హాసన్ సూచించారు. దీని ద్వారా చిన్న సినిమాలకు కూడా సమాన అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ ఓటీటీ సంస్థల ఆధిపత్యం పెరుగుతోందని, దీని వల్ల చిన్న, మధ్యస్థాయి సినిమాలు ప్రేక్షకులకు చేరడం కష్టమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వినోద పన్ను రద్దు- యాంటీ పైరసీ ప్రత్యేక బృందంతయారీ, పంపిణీ, థియేటర్ నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల వినోద పన్ను (4శాతం)ను రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది తమిళ చిత్ర పరిశ్రమకు పెద్ద ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. అలాగే పైరసీ కారణంగా వేలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల శ్రమ పెట్టుబడులు నష్టపోతున్నాయని కమల్ హాసన్ ఆందోళన వ్యక్తం చేశారు. దీని కోసం తమిళనాడు పోలీస్ సైబర్ క్రైమ్ విభాగంలో ప్రత్యేక యాంటీ పైరసీ టీమ్ ఏర్పాటు చేయాలని కోరారు. పైరసీ కంటెంట్‌ను తక్షణమే తొలగించే అధికారాలు ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.రోజుకు 5 షోలు అనుమతి- ఓటీటీలోకి 8 వారాల తర్వాతేరాష్ట్రవ్యాప్తంగా అన్ని సినిమాలకు రోజుకు ఐదు షోలు ప్రదర్శించేందుకు అనుమతి ఇవ్వాలని కమల్ హాసన్ మరో డిమాండ్‌లో పేర్కొన్నారు. దీంతో థియేటర్ల ఆదాయం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా విడుదల తర్వాత కనీసం ఎనిమిది వారాల గ్యాప్ తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నియమం పెట్టాలని ఆయన సూచించారు. దీంతో థియేటర్ల వ్యాపారం స్థిరంగా కొనసాగుతుందని చెప్పారు. తమిళనాడును దేశంలో ప్రధాన సినిమా ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని అమలు చేయాలని కమల్ హాసన్ ప్రభుత్వాన్ని కోరారు. ఇది ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు పర్యాటక రంగానికీ ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.తమిళనాడులో విజయ్, కమల్ హాసన్ భేటీపై ఆసక్తి నెలకొంది. విజయ్? సీఎం అయ్యాక తొలి భేటీ కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పుడు కమల్ హాసన్ ప్రతిపాదనలపై సీఎంా స్పందిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

# బంగాల్‌లో చక్రం తిప్పిన ఆర్ఎస్ఎస్‌దే కమల వికాసానికి సంఘ్ పక్కా వ్యూహం



**బంగాల్:**బంగాల్ ఎన్నికల్లో బీజేపీ తొలిసారిగా అద్భుత విజయాన్ని సాధించింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకుగానూ అనూహ్యంగా 207 చోట్ల గెలుపుబావుటా ఎగరేసింది. బంగాల్‌లో 2016 ఎన్నికల్లో 3 సీట్లు, 2021 ఎన్నికల్లో 77 సీట్లకు పరిమితమైన కమలదళం ఈసారి మాత్రం ఒంటరిగానే డబుల్ సెంచరీ కొట్టింది. ఈ సూపర్ బంపర్ రిజల్ట్ అంత ఆషామాషీగా రాలేదు. ఈ విజయంలో ఒక్క బీజేపీ శ్రమ మాత్రమే లేదు. ఆ పార్టీ మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)కు చెందిన సంఘ్ ప్రచారక్‌ల అలుపెరుగని గ్రౌండ్ వర్క్ కూడా ఉంది. ఏమాత్రం మీడియా పబ్లిసిటీని కోరుకోకుండా, అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఆర్ఎస్ఎస్ చేసిన క్షేత్రస్థాయి పని వల్లే బంగాల్‌లో బీజేపీకి అధికార పీఠం దక్కింది. ఇంతకీ ఆర్ఎస్ఎస్ గ్రౌండ్ వర్క్ ఎలా చేసింది హిందూ ఓటర్లలోని ఏయే వర్గాలను ఏవిధంగా ఆకట్టుకుంది 2021 బంగాల్ ఎన్నికల ఫలితాల నుంచి బీజేపీ ఏం గ్రహించింది 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గడానికి, ఆర్ఎస్ఎస్‌తో సమన్వయ లోపం ఒక కారణమా ? ఈ కథనంలో తెలుసుకుందాం.పెద్దసంఖ్యలో ఆర్ఎస్ఎస్ శాఖల ఏర్పాటుబంగాల్‌తో ఆర్ఎస్ఎస్ అనుబంధం చాలా పాతది. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ తొలి శాఖను కోల్‌కతాలో 1939లో ప్రారంభించారు. రాష్ట్రంలో 1977 నుంచి 2011 వరకు దాదాపు 34 ఏళ్ల పాటు కమ్యూనిస్ట్ ప్రభుత్వం బలంగా సాగింది. ఆ టైంలో ఆర్ఎస్ఎస్ బహిరంగంగా రాజకీయ ప్రభావం చూపలేకపోయింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలు, సేవా కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాల్లో గిరిజన కళ్యాణ్ ఆశ్రమాల ద్వారా తన పునాదిని నిశ్శబ్దంగా విస్తరించుకుంటూ వచ్చింది. 2011లో కమ్యూనిస్ట్ పాలన అంతమై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారంలోకి వచ్చిన తర్వాత, బంగాల్‌లో ఆర్ఎస్ఎస్ శాఖల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇప్పుడు ఉత్తర, మధ్య, దక్షిణ బంగాల్ ప్రాంతాల్లో దాదాపు 4,500కుపైగా ఆర్ఎస్ఎస్ శాఖలు ఉన్నాయి. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ శాఖ లేని జిల్లా కానీ, ప్రాంతం కానీ లేదు.2021 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర బీజేపీకి 200 సీట్ల లక్ష్యాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్దేశించారు. కానీ అప్పట్లో పార్టీ 77 సీట్లకు మించి గెలవలేకపోయింది. దీంతో కేవలం రాజకీయ ర్యాలీలు, పత్రికా సమావేశాలతో రాష్ట్ర అధికార పీఠాన్ని కైవసం చేసుకోలేమని బీజేపీ కేంద్ర నాయకత్వం గ్రహించి ఉండొచ్చు. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే, తొలుత ప్రజల విశ్వాసాన్ని గెల్చుకోవాలని కమలదళం తెలుసుకుంది. బంగాల్‌లోని మైనారిటీ ఓటు బ్యాంకు మొత్తం మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ వైపే ఉంది. ఇక ఇదే సమయంలో హిందూ వర్గంలోని ప్రధాన వర్గాల మద్దతును సైతం టీఎంసీ పొందుతోంది. బీజేపీ తనదైన శైలిలో కేవలం హిందూ ఓటుబ్యాంకుపైనే ఫోకస్ పెట్టింది. ఈ ప్రయత్నంలో కమలదళానికి ఆర్ఎస్ఎస్ సహాయ సహకారాలను అందించింది.

# పెరగనున్న సుప్రీం కోర్టు జడ్జిల సంఖ్య




**న్యూ ఢిల్లీ :**భారతీయ న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దీనికి అనుగుణంగా సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుకునేందుకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీ ంకోర్టు (జడ్జీల సంఖ్య) సవరణ చట్టం--202 6కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపా రు. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 34 మంది సుప్రీం జడ్జీల సంఖ్య ఇకపై 38కి పెరగను ంది.ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఆదివారం వెల్లడిం చారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ ప్రతిపా దనను ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకు న్నట్లు అర్జున్ రామ్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన సవరణ చట్టానికి ఈ నెల 5న మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేశారు. అనంతరం రాష్ట్రపతికి పంపగా ఆమె ఆమోదించారు. జడ్జీల సంఖ్య పెంపు నిర్ణయంపై లాయర్లు, ఇతర జడ్జీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో జడ్జీల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య పెంచడం మంచిదన్నారు. అలాగే, కేసుల పరిష్కారానికి వీలుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# పెళ్లి ప్రతిపాదన నిరాకరించినందుకు.. వివాహిత మహిళ, ఆమె కుటుంబంపై వ్యక్తి యాసిడ్ దాడి




**లక్నో:** పెళ్లైన వ్యక్తి వివాహిత మహిళను పెళ్లి చేసుకుంటానని ప్రతిపాదించాడు. నిరాకరించడంతో నిద్రిస్తున్న ఆమెతో పాటు కుటుంబ సభ్యులపై యాసిడ్ పోశాడు. ఆ మహిళతో పాటు ఆమె భర్త, పిల్లలకు గాయాలయ్యాయి. ) ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షేర్‌గఢ్ ప్రాంతానికి చెందిన దేవికి వివాహం కావడంతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త, తన కుటుంబంతో కలిసి ఆమె నివసిస్తున్నది.కాగా, అదే ప్రాంతానికి చెందిన ఉమేష్ కశ్యప్‌కు పెళ్లైంది. అయితే వివాహిత అయిన దేవిని పెళ్లి చేసుకుంటానని అతడు ప్రతిపాదించాడు. నిరాకరించిన ఆమెపై కక్షగట్టాడు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున దేవి ఇంటి పైకప్పు నుంచి ఉమేష్ లోపలకు ప్రవేశించాడు. ఇంటి వరండాలో కుటుంబంతో కలిసి నిద్రిస్తున్న దేవి, దోమ తెర నుంచి యాసిడ్ పోశాడు. దీంతో దేవి, ఆమె భర్త, ఇద్దరు పిల్లలు యాసిడ్ దాడిలో గాయపడ్డారు.

# క్లాస్ 12 ఫలితాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో పెరిగిన ఆందోళన



**న్యూ ఢిల్లీ :** సీబీఎస్ఈ క్లాస్ 12 ఫలితాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో వ్యక్తమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఈసారి అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఌావీ) విధానం పూర్తిగా పారదర్శకమైనదని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆందోళన తగ్గించేందుకు రీవాల్యుయేషన్, ఆన్సర్ షీట్ వెరిఫికేషన్ ఫీజులను తగ్గించినట్లు వెల్లడించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమమే కేంద్ర విద్యాశాఖ, సీబీఎస్ఈ ప్రధాన లక్ష్యమన్నారు.ఏ విద్యార్థికీ తాను అర్హత కంటే తక్కువ మార్కులు వచ్చాయనే భావన కలగకూడదని చెప్పారు. విద్యార్థులు రాసిన సమాధానాలకు సరైన మూల్యాంకనం జరగాలని తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈసారి క్లాస్ 12 పరీక్షల మూల్యాంకనంలో ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సుమారు 98 లక్షల ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి వాటి పీడీఎఫ్ కాపీలు రూపొందించినట్లు చెప్పారు. స్కానింగ్ సమయంలో మూడు స్థాయిల భద్రతా ప్రమాణాలు పాటించామని వివరించారు. ఒక్క పేజీ కూడా మిస్ కాకుండా, ప్రతి సమాధానం స్పష్టంగా కనిపించేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు.అయితే కొంతమంది విద్యార్థులు చాలా లైట్ కలర్ ఇంక్‌తో రాయడం వల్ల కొన్ని ఆన్సర్ షీట్లు పూర్తిగా స్పష్టంగా స్కాన్ కాలేదని తెలిపారు. ఇలాంటి సుమారు 13 వేల ఆన్సర్ షీట్లను ప్రత్యేకంగా గుర్తించి మాన్యువల్‌గా పరిశీలించినట్లు చెప్పారు. వాటిని నిపుణ ఉపాధ్యాయులతో చెక్ చేయించి మార్కులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆన్-స్క్రీన్ మార్కింగ్ వల్ల గతంలో ఎదురైన టోటలింగ్ తప్పిదాలు పూర్తిగా నివారించగలిగామని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. "ఇప్పటివరకు ప్రాంతీయ కార్యాలయాల పరిధిలోనే మూల్యాంకనం జరిగేది. ఇప్పుడు ఓఎస్ఎం వల్ల దేశంలో ఎక్కడి నుంచైనా మూల్యాంకనం నిర్వహించే అవకాశం లభించింది. దీంతో మరింత పారదర్శకత, నిష్పాక్షికత పెరిగింది" అని వివరించారు.

# అధిక జ్యేష్ఠ మాసం- ఈ ప్రత్యేక తిథుల్లో చేయాల్సిన, చేయకూడని పనులు ఇవే!



తెలుగు పంచాంగం ప్రకారం మే 17 నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది. ప్రతి సంవత్సరంలో 12 నెలలు ఉంటే ఈ సంవత్సరంలో మాత్రం 13 నెలలు ఉండటం విశేషం. సాధారణంగా అధిక మాసంలో శుభకార్యాలు నిషిద్ధం అయినప్పటికీ కొన్ని వైదిక పరమైన కార్యక్రమాలు జరుపుకోవచ్చని పండితులు చెబుతున్నారు. అయితే అధిక జ్యేష్ఠంలో కూడా కొన్ని ప్రత్యేక తిథులు ఉంటాయి. శాస్త్రం సమ్మతించిన కొన్ని శుభకార్యాలు కూడా చేసుకోవచ్చు.

అధిక జ్యేష్ఠంలో పుణ్య తిథులు

మే 17, ఆదివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి: ఈ రోజు నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది.మే 18, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ విదియ: చంద్రోదయం. అధిక మాసంలో వచ్చే తొలి చంద్రోదయం. ఈ రోజు సాయంత్రం మనః కారకుడైన చంద్రుని నెలవంకను దర్శించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ రోజు చంద్రుని ధ్యానించడం వలన శుభాలు చేకూరుతాయి.

మే 22, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ షష్టి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణమే 23, శనివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ సప్తమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ, బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మే 25, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ నవమి/దశమి: రోహిణి కార్తె ప్రారంభం

మే 27, బుధవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవం, మూడేళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే పద్మిని ఏకాదశి

మే 28, గురువారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి/త్రయోదశి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలు ప్రారంభం, ధ్వజారోహణం, పక్ష ప్రదోషంమే 29, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి: కర్తరి త్యాగంమే 31, ఆదివారం, అధిక జ్యేష్ఠ పౌర్ణమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి చక్రస్నానం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాలు సమాప్తం.జూన్ 1, సోమవారం అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి గరుడోత్సవంజూన్ 2, మంగళవారం అధిక జ్యేష్ఠ బహుళ విదియ: యమునా నది పుష్కరాలు ప్రారంభం, ఆది పుష్కరాలు

జూన్ 4, గురువారం అధిక జ్యేష్ఠ బహుళ చవితి: సంకష్టహర చవితి

చవితి: సంకష్టహర చవితి

జూన్ 5, శుక్రవారం అధిక జ్యేష్ఠ బహుళ పంచమి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం, హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి చక్రస్నానం, బ్రహ్మోత్సవాలు ముగింపు, ధ్వజావరోహణం

జూన్ 8, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అష్టమి: మృగశిర కార్తె ప్రారంభం

జూన్ 11, గురువారం, అధిక జ్యేష్ఠ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి

జూన్ 12, శుక్రవారం, అధిక జ్యేష్ఠ బహుళ ద్వాదశి/త్రయోదశి: పక్ష ప్రదోషం

జూన్ 13, శనివారం, అధిక జ్యేష్ఠ బహుళ త్రయోదశి/చతుర్దశి: శని త్రయోదశి, మాస శివరాత్రిజూన్ 15, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అమావాస్య: సోమవతి అమావాస్య ఈ రోజుతో అధిక జ్యేష్ఠం సమాప్తమవుతుంది.

అధిక మాసంలో ఏవి చేయవచ్చు? ఏవి చేయకూడదు?అధిక మాసంలో వివాహాలు, గృహప్రవేశాలు, నామకరణ వేడుకలు, శంకుస్థాపనలు, ఉపనయనాలు, అన్నప్రాశను, నూతన వ్యాపార ప్రారంభాలు, అక్షరాభ్యాసాలు, పిల్లలకు చెవులు కుట్టించడం వంటి శుభకార్యాలు నిర్వహించకూడదు. శ్రీమంతం వేడుకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించవచ్చు.విష్ణువు ఆరాధనప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పడే ఈ అధిక మాసానికి శ్రీ మహావిష్ణువు అధిపతి కావున ఈ అధిక మాసం సమయంలో శ్రీ మహావిష్ణువును భక్తితో పూజించిన వారికి ధనధాన్యాలకు, అష్టైశ్వర్యాలకు కొరత ఉండదని స్వయంగా శ్రీ మహావిష్ణువే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఈ మాసంలో చేసే జపతపాలకు, పితృ కార్యాలకు, దానధర్మాలు అధిక ఫలం ఉంటుందని శాస్త్ర వచనం. రానున్న అధిక మాసంలో శాస్త్రం సూచిన విధంగా పుణ్య తిథులు ఆచరిస్తూ శ్రీ మహా విష్ణువును పూజిస్తూ సకల సౌభాగ్యాలు పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత ం విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వట సావిత్రి వ్రతం రెండు సార్లు ఎందుకు చేస్తారు?- భర్త ఆయుష్షు పెంచే ఈ పూజ విశేషాలు మీకు తెలుసా?





వట సావిత్రి వ్రతాన్ని సంవత్సరానికి రెండు సార్లు ఆచరిస్తారు. మొదటిసారి వైశాఖ అమావాస్య నాడు, రెండోసారి జ్యేష్ఠ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. మహిళలు తమ సౌభాగ్యం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. వట సావిత్రి వ్రతం పాతివ్రత్యం, త్యాగం, భక్తికి ప్రతీక. ఈ సందర్భంగా ఈ ఏడాది వట సావిత్రి వ్రతం ఎప్పుడు ఆచరించాలి? పూజ విధివిధానా లేమిటి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**2026 లో వట సావిత్రి వ్రతం ముహూర్తం ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం ఈ ఏడాది మే 16, శనివారం వైశాఖ అమావాస్య సందర్భంగా మొదటిసారి వట సావిత్రి వ్రతాన్ని ఆచరించాలి. తిరిగి జూన్ 29, సోమవారం, నిజ జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. మే 17, శనివారం రోజు ఉదయం 7:12 నిమిషాల నుంచి 8:24 నిమిషాల వరకు పూజకు సుముహూర్తం. అలాగే జూన్ 29, సోమవారం రోజు ఉదయం 8:55 నిమిషాల నుంచి 10:40 వరకు పూజకు సుముహూర్తం. ఈ సందర్భంగా వట సావిత్రి వ్రతం విశిష్టత తెలుసుకుందాం.

**వట సావిత్రి వ్రతం విశిష్టత**

పురాణాల ప్రకారం వట సావిత్రి వ్రతాన్ని ఆచరించిన మహిళ సకల పాపాల నుంచి విముక్తి పొంది శాశ్వత ఆనందాన్ని పొందుతుందని, ఆమె భర్త ఆయుష్షు పెరుగుతుందని విశ్వాసం. మహిళ తన పాతివ్రత్య ధర్మంలో భాగంగా తన భర్త దీర్ఘాయువు కోసం ఆచరించే ఈ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడం వల్ల దాంపత్య జీవితంలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని విశ్వాసం. అలాగే ఈ వ్రతాన్ని ఆచరించిన మహిళ మరణానంతరం స్వర్గాన్ని పొందుతుందని కూడా పురాణాలు చెబుతున్నాయి. పూర్వం సతీసావిత్రి ఈ వ్రత ~న్ని గా పురాణాలు చెబుతున్నాయి.

**మర్రి చెట్టునే ఎందుకు పూజించాలి?**

'వట' వృక్షం అంటే మర్రిచెట్టు. మర్రిచెట్టు విశిష్టత గురించి బ్రహ్మ, వాయు, పద్మ పురాణాల్లో ప్రత్యకంగా వివరించి ఉంది. వట సావిత్రి వ్రతం రోజు మర్రి చెట్టును పూజించడం విశేషం. మర్రిచెట్టు దీర్ఘాయువుకు, స్థిరత్వానికి ప్రతీకగా భావిస్తారు. మర్రిచెట్టులో సకల దేవతలు కొలువై ఉంటారని విశ్వసిస్తారు. మర్రిచెట్టు మూలంలో బ్రహ్మ, కాండంలో విష్ణువు, కొమ్మల్లో శివుడు నివాసం ఉంటాడని పురాణాలు చెబుతున్నాయి.

**సీతాదేవి ఇచ్చిన వరం**

మర్రి చెట్టును జాగ్రత్తగా గమనిస్తే శాఖోపశాఖలుగా విస్తరించి ఉంటుంది. శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం సీతాదేవి మర్రి చెట్టుకు వరం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఎలాగైతే మర్రి చెట్టు శాఖోపశాఖలుగా విస్తరించి ఉంటుందో అలాగే వట సావిత్రి వ్రతం రోజు మర్రి చెట్టును పూజించిన వారి వంశం కూడా విస్తరిస్తుందని సీతాదేవి వరం ఇచ్చిందంట! వట సావిత్రి వ్రతం రోజు మర్రి చెట్టును ఎలా పూజించాలి, వ్రతవిధానం ఏమిటో తెలుసుకుందాం.

**వటసావిత్రి వ్రత విధానం**

వట సావిత్రి వ్రతాన్ని ఆచరించేవారు ఈ రోజు సూర్యోదయంతోనే నిద్ర లేచి తలారా స్నానం చేసి శుచిగా ముందు ఇంట్లో నిత్య పూజ పూర్తి చేసుకోవాలి. ఈ రోజంతా ఉపవాసం ఉంటానని భగవంతుని సమక్షంలో దీక్ష తీసుకోవాలి. ఇంటికి సమీపంలోని మర్రి వృక్షం ~ంగం ప్రకారం ఈ ఏడాది మే 16, శనివారం వైశాఖ అమావాస్య సందర్భంగా మొదటిసారి వట సావిత్రి వ్రతాన్ని ఆచరించాలి. తిరిగి జూన్ 29, సోము, అక్షింతలతో మర్రి చెట్టు మొదలును పూజించాలి. అనంతరం పవిత్రమైన దారాన్ని మర్రి చెట్టు చుటా ముందు ఇంట్లో నిత్య పూజ పూర్తి చేసుకోవాలి. ఈ రోజంతా ఉపవాసం ఉంటానని భగవంతుని సమక్షంలో దీక్ష తీసుకోవాలి. ఇంటికి సమీపంలోని మర్రి వృక్షంాంగం ప్రకారం ఈ ఏడాది మే 16, శనివారం వైశాఖ అమావాస్య సందర్భంగా మొదటిసారి వట సావిత్రి వ్రతాన్ని ఆచరించాలి. తిరిగి జూన్ 29, సోము, అక్షింతల్తూ మూడు సార్లు తిప్పి చెట్టు కాండానికి రక్షాబంధనంగా కట్టాలి. ఇలా పవిత్ర దారంతో చెట్టుకు కట్టడం వల్ల వ్రతం ఆచరించే వారి కుటుంబానికి త్రిమూర్తుల రక్ష ఉంటుందని విశ్వాసం.

**సతీసావిత్రి ఆచరించిన వ్రతం**

అనంతరం మర్రి చెట్టు మొదట్లో దీపారాధన చేసి, అగరుబత్తీలు వెలిగించాలి. అనంతరం మర్రి చెట్టు మొదలు దగ్గర కొబ్బరికాయ కొట్టి నమస్కరించాలి. పూర్వం సతీసావిత్రి ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల తన భర్త సత్యవంతుని యమధర్మరాజు నుంచి కాపాడుకుందంట! అందుకే ఈ వ్రతానికి వట సావిత్రి వ్రతమని పేరు వచ్చింది. పూజ పూర్తయ్యాక సత్యవంతుడు, సావిత్రిల కథ చదువుకోవాలి. సాయంత్రం వరకు ఉపవాసం ఉండి రాత్రి నక్షత్ర దర్శనం అనంతరం ఉపవాసాన్ని విరమించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించి సావిత్రి తన భర్త ప్రాణాలను కాపాడుకుంది కాబట్టి మహిళలు తమ భర్త దీర్ఘాయువు కోసం ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా మారింది. అందుకే వటసావిత్రి వ్రతానికి అంత ప్రాముఖ్యత.

**పూర్వీకులకు స్వర్గ ప్రాప్తి కలిగించే గయలో వట వృక్షం**

గయలో ఉన్న వేదకాలం నాటి ఓ మర్రిచెట్టును పూజించిన పూర్వీకులు స్వర్గ ప్రాప్తి పొందారని భక్తుల విశ్వాసం. మదన్?పుర్ ప్రాంతంలో ఉన్న ఈ మర్రిచెట్టు పితృ తీర్థంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. సంతానం కోసం, భర్త దీర్ఘాయుష్షు కోసం ఎందరో భక్తులు ఇక్కడకు వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు.

వట సావిత్రి వ్రతం రెండుసార్లు ఎందుకు?

సౌరమానం, చాంద్రమానం పంచాంగాలను అనుసరించి ఉత్తర భారతంలో ఈ వ్రతాన్ని వైశాఖ అమావాస్య అనగా మే 17, శనివారం ఆచరిస్తే, దక్షిణ భారతంలో జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి అనగా జూన్ 29, సోమవారం నాడు జరుపుకుంటారు. కుదిరితే రెండుసార్లు కూడా ఆచరించవచ్చు. మనం కూడా వట సావిత్రి ఆచరించి సకల సౌభాగ్యాలు పొందుదాం.

**శుభం భూయాత్!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకు మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రస్త్రశ్రీఱఅస్త్ర ంఎఱశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడ ంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తు న్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది.మెదడు చురుగ్గా : భాషలు పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయంలోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? - మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. - ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ర ు గ ు ప ర చ డ ం లో న ా సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

